సంపుటి: 1 | సంచిక: 178 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 27 జనవరి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

భారత్ బయోటెక్ చుక్కలమందు 'ఇన్కోవాక్' విడుదల

కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జనవరి 26 : భారత దేశంలో తయారైన, ప్రపంచంలో మొట్టమొదటి నాసికా కోవిడ్ టీకాను గురువారం ఆవిష్కరించారు. దీనిని భారత్ బయోటెక్ తయారు చేసింది. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా దీనిని కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవీయ, జితేంద్ర సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం మాండవీయ నివాసంలో జరిగింది. పరిమిత ఆత్యవసర వినియోగానికి నాసికా కోవిడ్ టీకా ఇంకోవాక్‌కు డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. దీనిని మధ్యవర్తులకు అనుమతి గత ఏడాది నవంబరులో లభించింది. దీనిని మధ్యవర్తులకు హెటిరోలాగ్ బూస్టర్ డోస్‌గా వాడవచ్చునని తెలిపింది. భారత్ బయోటెక్ గతంలో వెల్లడించిన వివరాల ప్రకారం, ఇంకోవాక్ ధర ప్రైవేట్ మార్కెట్లో రూ.800 కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.325గా నిర్ణయించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

- ఇందిరాగాంధీ స్టేడియంలో జెండా ఆవిష్కరించిన గవర్నర్
- నాడు నేడు అభివృద్ధి.. నవరత్నాల పురోగతిపై ఫోకస్
- వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్
- ఎట్ హోమ్‌కు హాజరైన సీఎం జగన్ దంపతులు

విజయవాడ, జనవరి 26 (యాదార్థవాది): ఆంధ్రప్రదేశ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. వేడుకల సందర్భంగా పరేడ్‌లో నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ వివిధ శాఖల శకటాలు పరేడ్‌లో ప్రదర్శించారు. గణతంత్ర వేడుకల్లో గవర్నర్ ప్రసంగిస్తూ.. "నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ జరిగింది. నవరత్నాల పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం, విద్యా కానుక ద్వారా కిట్, టీబీక్ విద్యార్థులకు సాయం అందిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక రంగానికి చెప్పుకుంటూ.. వ్యవసాయం, రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు కుటుంబాలకు ఏటా రూ.13,500 సాయం చేస్తున్నామని గవర్నర్ హరిచందన్ తెలిపారు. అయితే గవర్నర్ స్పీచ్‌లో పొరపాట్లు దొర్లాయి. ఉత్తరాంధ్ర సుజల ప్రవాహ

..మిగతా 2లో

కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

- త్రివర్ణ పతాకం ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము
- ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా
- సత్తాను చాటి చెప్పిన త్రివిధ దళాలు
- ఆకట్టుకున్న ఆర్మీ పరేడ్
- దేశ ప్రజలకు మోదీ శుభాకాంక్షలు
- అమర జవానులకు నివాళి

న్యూఢిల్లీ, జనవరి 26: దేశవ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భారత్ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో గల కర్తవ్య పథ్ మొదటి సారిగా పరేడ్‌ను నిర్వహించారు. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలు తమ సత్తాను చాటాయి. గణతంత్ర వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ రిపబ్లిక్ డే వేడుకల్లో రాష్ట్రపతితో కలిసి ఈజిప్ట్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఫతే ఆల్ సీసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రపతి ముర్ము గౌరవవందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ఉమ్మడిపవ జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, పలువురు

..మిగతా 2లో

ఆర్థిక సంక్షోభంతో పాక్ విలవిల

విదేశీ పర్యటనలు, లగ్జరీ వాహనాల కొనుగోలుపై నిషేధం

ఇస్లామాబాద్, జనవరి 26 : తీవ్ర ఆర్థిక సంక్షోభం దుమ్ముదులపడంతో ఆర్థిక క్రమశిక్షణను పాటించేలా పాకిస్తాన్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఎంపీలకు ఇచ్చే వేతనాల కోత నుంచి విదేశీ టూర్లు, లగ్జరీ వాహనాల కొనుగోలు వరకూ దుబారా ఖర్చులకు కళ్లెం వేయాలని నిర్ణయించింది. ఇక తన ఆర్థిక సమస్యల్ని తనే పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ ఆమెరికా సాయాన్ని అర్థించింది. ఎన్నికలకు ముందు దేశాన్ని

..మిగతా 2లో

తెలంగాణలో ఏం జరుగుతుందో

ప్రజలు గమనిస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన తీరు చరిత్రలో నిలిచిపోతుంది

గణతంత్ర వేడుకల సందర్భంగా కొందరిని సన్మానించాం : రాష్ట్ర గవర్నర్ తమిళిసై

పుదుచ్చేరి: తెలంగాణ రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని రాష్ట్ర గవర్నర్ తమిళిసై అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అగౌరవపరిచిన తీరు చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. ఈమేరకు పుదుచ్చేరిలో గవర్నర్ మీడియాతో మాట్లాడారు. "ప్రజల మధ్య గణతంత్ర వేడుకలు జరగకుండా చేయాలని యత్నించారు. ఓ త్రీయాభిలాషి కోర్టుకు వెళ్లడంతో మళ్లీ వేడుకలకు అవకాశం వచ్చింది. గణతంత్ర వేడుకలు ఘనంగా జరపాలని రెండు నెలల క్రితమే ప్రభుత్వానికి లేఖ రాశా. దాన్ని పక్కనపెట్టి రాజ్‌భవన్‌లోనే జరుపుకోవాలని రెండు రోజుల క్రితమే సమాచారమిచ్చారు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం ప్రసంగ పాఠాన్ని కూడా ప్రభుత్వం పంపలేదు. గణతంత్ర వేడుకల సందర్భంగా కొందరిని

సన్మానించాం. గణతంత్ర వేడుకలు ప్రజల మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చింది" అని గవర్నర్ అన్నారు.

రాష్ట్రాన్ని, ప్రజల్ని విడగొట్టింది చాలు..

ఇక ఆపేయండి

- మరోమారు చేర్చాలు అంటే నేనేంటో చూపిస్తా
- విభజన వాదుల నా సత్తా ఏంటో చూపుతా
- ఇప్పటికే మీరు చేసిన విభజన రాజకీయాలు చాలు
- చేర్చాలవాద ధోరణితో మాట్లాడితే నాలాంటి తీవ్రవాదిని మరుదు
- గణతంత్ర వేడుకల్లో ఘాటుగా హెచ్చరించిన జనసేనాని

గుంటూరు, జనవరి 26 (యాదార్థవాది) చేర్చాలవాద ధోరణి తో రాష్ట్రాన్ని, ప్రజల్ని విడగొట్టింది చాలు.. ఇక ఆపేయండి' అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మాటుగా హెచ్చరించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమకు ప్రత్యేక రాష్ట్రాలు కావాలంటూ ఇటీవల కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఈ సందర్భంగా పవన్ నిప్పులు చెరిగారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రిపబ్లిక్ డే రోజున చెప్పన్నా.. ఏపీకి చెందిన నేతలు చేర్చాలువాద ధోరణితో మాట్లాడితే నాలాంటి తీవ్రవాదిని ఇంకోసారి చూడరు. పిసినిగొయాం.. మీ బతుకులకేం తెలుసు? కాన్‌స్టిట్యూషన్ అనెంట్ డిటేచ్ చదివారా? అవిసీలో మునిగిపోయిన.. పబ్లిక్ పాలసీ తెలియని మీరు రాష్ట్రాన్ని విడగొట్టేస్తారా?

..మిగతా 2లో

నిరుద్యోగులకు భృతి చెల్లిస్తాం

ఛత్తీస్‌గఢ్ సీఎం ప్రకటన

రాయ్‌పూర్, జనవరి 26: ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరం (2023 -24) నుంచి యువతకు ప్రతినెలా నిరు ద్యోగ భృతి చెల్లించనున్నట్లు వెల్లడించారు. అయితే, నెలకు ఎంత మొత్తాన్ని ఇస్తామనే అంశాన్ని మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. 2018లో జరిగిన ఛత్తీస్‌గఢ్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఈ హామీ ఇచ్చింది. అయితే, తాజాగా బస్తర్ జిల్లా

..మిగతా 2లో

బడ్జెట్ హల్వాను పంచిన నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ, జనవరి 28 : బడ్జెట్‌కు ముందు ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న వారందరికీ ఈ హల్వా పంచిపెట్టారు. బడ్జెట్

..మిగతా 2లో

జనసేన, బీజేపీ కలిసే ఉన్నాయి

2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

ఏపీలో అభివృద్ధి కుంటుపడిందన్న సోము వీర్రాజు

ఒంగోలు, జనవరి 26 (యాదార్థవాది): జనసేన, బీజేపీ కలిసే ఉన్నాయని, 2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు పునిర్ధారించారు. టీడీపీ, జనసేన స్వీట్ బంపకాలపై వస్తున్న ప్రచారంపై మనవేనే ఆడ గాలన్నారు. పరిణామల ఏర్పాటుకి రాష్ట్రంలో ఒక్క పొలీసీ కూడా లేదన్నారు. ప్రశాంం జిల్లా టిబికి కార్యవర్గ సమావేశాల్లో ఆమన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర పొలిపీపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రాష్ట్రం విడిపోయిన తరువాత సరైన దిశ దశ లేక పోవడానికి కుటుంబ

..మిగతా 2లో

లోకేష్‌కు తండ్రి మద్దతు సరిపోదు

మొదట ప్రజా విశ్వాసం పొందాలి: ఎంపీ విజయసాయిరెడ్డి

విజయవాడ టాప్ జనవరి 26 (యాదార్థవాది) టిడిపి యువనేత లోకేశ్ బనం గొంతుగా మారాలంటే తండ్రి చంద్రబాబునాయుడు మద్దతు సరిపోదని,ముందట ప్రజల విశ్వాసం పొందాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో నోన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత 44 నెలలుగా అందిస్తున్న బనరంలక పాలన-ఆసాధ్యమనుకున్న ఎన్నో ప్రజాహిత చర్యలను నుసాధ్యం చేస్తోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలూ గతిస్థ సంతృప్త స్థాయిలో జీవనం సాగిస్తున్నారని అన్నారు. అయితే, 2019లో ప్రజలు తిరస్కరించిన తెలుగదేశం నేడు దిక్కుతోచని స్థితికి చేరిందని చెప్పారు. రాజకీయ పొరాస్తాలో నిలబడి గమ్యం కనబడని దిశగా పయనగలిస్తోందన్నారు. అందుకే, ఎలాగైనా ప్రజలకు వరంగా కొన్ని వారాలు కనపడడానికి టీడీపీ అధినేత కుమారుడు నారా లోకేశ్ పాదయాత్రకు దిగుతున్నాని చెప్పారు. జనం మధ్య నడవడానికి తెగ ప్రయాసపడు తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆతను ప్రజలకు రాసిన లేఖలో ఐదైన హామీలు హా స్యాస్పదంగా ఉన్నాయన్నారు. అసలు సమస్యలే లేని రాష్ట్రంలో బాటే పరిష్కారానికి సారధి అవతానని

..మిగతా 2లో

సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం అని ఎలా అంటారు

- పవన్ లక్ష్మల్లా చంద్రబాబును సీఎం చేయడమే
- చంద్రబాబు వేతిలో పవన్ కళ్యాణ్ రిమోట్
- గతంలో ఇన్ని ఎక్కువ నిధులనే జగన్ ఖర్చు చేశారు
- మీడియా సమావేశంలో సజ్జల విమర్శలు

అమరావతి, జనవరి 26 (యాదార్థవాది) ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అయ్యాయని అంటున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏ ఆధారాలతో అంటున్నారు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూం.. గత్తే ఆర్థిక్‌లో వచ్చి చంద్రబాబు ఇచ్చిన ప్రిన్స్ వచి చెప్పారని విమర్శించారు. సబ్‌ప్లాన్ కంటే ఎక్కువగా నిధులు అందిస్తున్నామన్నారు. చంద్రబాబు చెత్తలో రూ. 38 వేల కోట్లు ఖర్చు చేశారు... జగన్ మూడేళ్లలో రూ. 48 వేల కోట్లు నిధులు ఖర్చులు చేస్తున్నారు. పాలిటికల్‌గా, పరపులు వరంగా ఎస్సీ, ఎస్టీలకు జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. సకలశాఖల మంత్రి అని పవన్ తనపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. టాక్షిలోనా కేసులని ప్రజల్లో ఏదో క్రియేట్ చెయ్యడానికి ఇలా చేస్తున్నారని మండిపడ్డారు. పాత్రుల గురించి పవన్ చెప్పిన మాటలు

..మిగతా 2లో

మూడు రాజధానులే మా విధానం

పవన్‌వి సన్నాసి రాజకీయాలన్న బొత్స

గుంటూరు, జనవరి 26 (యాదార్థవాది) ఏపీలో 3 రాజధానులే వైసీపీ ప్రభుత్వ విధానమని మంత్రి బొత్స సత్యనారాయణ పునరుద్ఘాటించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, 3 రాజధానులు తమ లక్ష్యమని, పవన్ సన్నాసి మాటలు మాట్లాడుతున్నారని మంత్రి బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీని అభివృద్ధి చేస్తుంటే పవన్‌కు ఎందుకు ఇబ్బందని, పవన్ ఆరువులకు ఎవరూ భయపడరని మంత్రి బొత్స హెచ్చరించారు. పవన్ రాజకీయాలు చూస్తుంటే విరిక్తి కలుగుతోందని, కేవ పాలిక.. పవన్‌కు పెద్ద తీరా లేదని మంత్రి బొత్స విమర్శించారు. పవన్ బాగా దబ్బు ఖర్చుపెట్టి బాగాహ బాహనం చేయించుకున్నారని, రాష్ట్రమంతా తిరుగు.. నిన్ను ఎవరు వద్దన్నారు? అని బొత్స చన్నారు. ఊగాది నాటికి విశాఖకు రాజధాని తరలిస్తామని, ఉత్తరాంధ్ర ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని బొత్స వ్యాఖ్యానించారు.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరు

- ట్రాక్టర్ ర్యాలీలతో రైతు సంఘాల నిరసనలు
- జిల్లాల్లో కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు

కాకినాడ, జనవరి 26 (యాదార్థవాది): కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చేపట్టారు. ట్రాక్టర్లతో ర్యాలీలు తీసారు. పలు జిల్లాల్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు పల్నాడు జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో గురువారం నరసారావుపేట చట్టబంలోని రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం వరకు నిర్వహించారు. ఖుంది విమోచన చట్టాన్ని

..మిగతా 2లో

వారిద్దరికి సంస్థ నుంచి ఒకేసారి లేఆఫ్ సందేశం వచ్చింది. అంతర్జాతీయంగా 12,000 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల గూగుల్ వెల్లడించింది. కొవిడ్-19 పరిణామాల సమయంలో, అప్పటి అవసరాలకు తగ్గట్లుగా అధిక నియామకాలు చేపట్టామని.. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. ఈ లేఆఫ్స్పై సీఈఓ సుందర్ పిచాయ్ స్పందించారు. కంపెనీ వృద్ధి నెమ్మదించిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు విషయంలో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందన్నారు. ఈ విషయంలో ''స్పష్టమైన, కచ్చితమైన, ముందస్తుగా నిర్ణయం తీసుకోకపోయి ఉంటే సమస్య మరింత పెద్దదై పరిస్థితి చాలా దారుణంగా మారి ఉండేది'' అని ఆయన అన్నట్లు బ్లూమ్బెర్గ్ పేర్కొంది.

క్వాడ్‌లో భారత్ అందుకే చేరింది: పాంపియో

వాషింగ్టన్, జనవరి 26 : చైనా దురహంకార చర్యలను నిలువరించడానికే క్వాడ్ కూటమిలో భారత్ చేరిందని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో అన్నారు. స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అవలంబించే భారత్.. చైనా దుందుడుకు చర్యల కారణంగా తన వైఖరిని మార్చుకోవాల్సి వచ్చిందని తన తాజా పుస్తకం 'నెవర్ గివ్ యాన్ ఇంచ్: ఫైటింగ్ ఫర్ ది అమెరికా ఐ లవ్'లో పాంపియో పేర్కొన్నారు. 2020 జూన్లో తూర్పు లద్దాఖ్లోని గల్వాన్ లోయలో భారత్ - చైనా మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇరుపక్షాల వైపు పలువురు సైనికులు మరణించారు. ఈ ఉదంతం తర్వాత ఉభయ దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తన కొత్త పుస్తకంలో భారత్ను సామ్యవాద పునాదులపై ఏర్పడిన దేశంగా పాంపియో అభివర్ణించారు. ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో ఇటు అమెరికా, అటు రష్యా.. ఏ కూటమిలోనూ చేరకుండా భారత్ స్వతంత్ర వైఖరిని అవలంబించిందని పేర్కొన్నారు. ఇప్పటికీ దాదాపు అదే విధానాన్ని అనుసరిస్తోందని తెలిపారు. 2024లో పాంపియో అధ్యక్ష ఎన్నికల బరిలో ఉండే అవకాశం ఉందని అమెరికాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇండో- పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆగడాలను నిలువరించడమే లక్ష్యంగా 2017లో క్వాడ్ కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. అమెరికా, జపాన్, భారత్, ఆస్ట్రేలియా ఈ కూటమిలో సభ్య దేశాలు. భారత్ను ఈ కూటమిలోకి తీసుకురావడంలో ట్రంప్ నేతృత్వంలో అమెరికా ప్రభుత్వం విజయవంతమైందని పాంపియో అన్నారు. గల్వాన్ ఘర్షణ తర్వాత చైనాకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్లు భారత్లో ఊపందుకున్నాయని పుస్తకంలో గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో టిక్టాక్ సహా పలు చైనా యాప్లను భారత్ నిషేధించినట్లు పాంపియో పేర్కొన్నారు.భారత్, చైనా మధ్య దూరం పెరగడానికి కారణమేంటన్న ప్రశ్న తనకు తరచూ ఎదురయ్యేదని పాంపియో ఆ పుస్తకంలో రాసుకొచ్చారు. ''అమెరికా- భారతదేశం మధ్య గతంలో ఎన్నడూ లేనంత దగ్గరి సంబంధాలను ఏర్పరచుకోవడానికి తాము అవకాశాలను సృష్టించుకుంటున్నాం అని ఆ ప్రశ్నవేసేవాళ్లకు సమాధానమిచ్చే వాళ్లం'' అని పాంపియో పేర్కొన్నారు. భారత నాయకత్వం నుంచి కూడా తనకు ఇదే తరహా సమాధానం తరచుగా వినిపించేదని వెల్లడించారు.

ఆర్థిక సంక్షోభంతో పాక్ విలవిల

(మొదటిపేజీ తరువాయి)

నిత్యావసరాల ధరలు భగ్గుమంటాయనే భయంతో ఐఎంఎఫ్తో ఒప్పందాన్ని ఖరారు చేసుకోవడానికి పాకిస్తాన్ వెనుకడుగు వేస్తోంది. పాకిస్తాన్కు రుణ సాయం విషయంలో ఉదారంగా వ్యవహరించాలని ఐఎంఎఫ్ను ఒప్పించాల్సిం దిగా పాకిస్తాన్లో పర్యటిస్తున్న అమెరికా ప్రతినిధి బృందాన్ని పాక్ ఆర్థిక మంత్రి ఇషాఖ్ దర్ కోరారు. వరదలతో పాటు ఆర్థిక మాంద్యం విసిరిన సవాళ్లను పరిగణనలోకి తీసుకోవాలని ప్రతినిధి బృందానికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ఒప్పందాలన్నింటికీ పాకిస్తాన్ కట్టుబడి ఉంటుందని దేశంలో ఆర్థిక సుస్థిరత కోసం కఠిన చర్యలు చేపడుతుందని ఆయన అమెరిన్ బృందానికి హామీ ఇచ్చారు. ఇక ఆర్థిక క్రమశిక్షణ చర్యల్లో భాగంగా దుబారాకు కత్తెర వేసేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది.

సహజవాయువు, విద్యుత్ ధరల పెంపు
నిఘా సంస్థలకు విచక్షణారహిత నిధుల కేటాయింపు నిలిపివేత
సైనిక, పౌర అధికారులకు కేటాయించిన ప్లాట్లను వెనక్కితీసుకోవడం
ఎంపీల వేతనంలో 15 శాతం కోత, అలవెన్సుల రద్దు
ప్రీపెయిడ్ విద్యుత్, గ్యాస్ మీటర్ల ఏర్పాటు
అన్ని స్థాయిల్లో పెట్రోల్ వాడకం 30 శాతం తగ్గింపు
విదేశీ టూర్లు, లగ్జరీ వాహనాల కొనుగోలుపై నిషేధం

నిరుద్యోగులకు భృతి చెల్లిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

జగదల్పూర్లోని లాల్బాగ్ పరేడ్ మైదానంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి వచ్చే ఆర్థిక ఏడాది నుంచి నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ప్రకటించడం గమనార్హం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామీణ పరిశ్రమల విధానాన్ని రూపొందించనున్నట్టు సీఎం తెలిపారు. పరిశ్రమల శాఖ అభివృద్ధి చేసిన పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న ఫ్యాక్టరీలకు ఆస్తి పన్ను నుంచి మినహాయింపు కల్పిస్తామని వెల్లడించారు. రాయ్పూర్ విమానాశ్రయం సమీపంలో ఏరోసిటీ ఏర్పాటు; కార్మికులకు గృహ నిర్మాణ సహాయ పథకం, వ్యవస్థాపక రంగంలో మహిళల్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తామన్నారు. వీటితో పాటు గిరిజన సంస్కృతి, పండుగలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని.. అందుకోసం వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్రంలోని గిరిజనుల ప్రాబల్యం ఉన్న బస్తర్, సుర్గుజా డివిజన్లు, షెడ్యూల్ ప్రాంతాలలో పండుగల నిర్వహణ కోసం ప్రతి గ్రామ పంచాయతీకి ఏటా రూ.10వేలు చొప్పున సాయం అందిస్తామన్నారు.

లోకేష్‌కు తండ్రి మద్దతు సరిపోదు

(మొదటిపేజీ తరువాయి)

లోకేశ్ ఈ లేఖలో హామీ ఇచ్చాడని అన్నారు. పేద, సామాన్య ప్రజానీకం మేలు అంటేనే పట్టని ఈ 'యువనేత' తాను సకల జనుల గొంతుక అవుతానని చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని మండిపడ్డారు. ముందు ఈ పాదయాత్ర పుణ్యమా అని అఖిలాంధ్ర ప్రజనీకం గురించి చినబాబు తెలుసుకుంటే చాలున్నారు. తెలుగు భాషే కాదు, ప్రజల మాటలు కూడా అర్థంకాని ఈయన తెలుగుదేశం పార్టీకి భవితవ్యం ఏమిటో అంచనా వేస్తే చాలున్నారు. అలాంటిది, తాను యువతకు భవిత అవుతానని చెప్పడం ఆయన అజ్ఞానాన్ని తెలియజేస్తుందని చెప్పారు. మొదట పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల బాగోగులు తెలుసుకుని, వారి సంక్షేమానికి ఎలా కృషి చేయాలో తన కాలినడక ద్వారా లోకేశ్ తెలుసుకుంటే అదే పదివేలన్నారు... కనీసం తన పార్టీకి గొంతుక కాలేకపోయిన చంద్రబాబు అబ్బాయి సమస్త ఏపీ యువజనులకు భవిత అవుతానంటే నమ్మే అమాయక జనం రాష్ట్రంలో లేరని అన్నారు.. రాజకీయాల్లో ఎదగడం-తండ్రి ముఖ్యమంత్రిగా ఉండగా ఎమ్మెల్సీ కావడం, వెంటనే ఆయన కేబినెట్లో మంత్రి కావడం అంత తేలిక కాదని అన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో రాణించాలంటే తాతతండ్రుల వారసత్వంతో పాటు స్వయం కృషి, అంకితభావం కూడా అవసరమని లోకేశ్ హితబోత చేశారు. నలభై రోజులపాటు నాలుగొందల కిలోమీటర్లు తాను నడిస్తే తన తండ్రికి సీఎం పదవో, తనకు శాసనసభ్యత్వమో దక్కుతాయని ఆశించడం అత్యాశేననే విషయం 2024 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ యువనేతకు అనుభవపూర్వకంగా అర్థమౌతుందని విజయసాయిరెడ్డి చెప్పారు. .ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు..

స్పీచ్ ప్రిపరేషన్లో దొర్లిన పొరపాట్లపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి.

ఎట్ హోమ్‌కు..

రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎట్ హోమ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి, వైయస్ భారతి దంపతులు హాజరయ్యారు. అదే విధంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు, ఇతర న్యాయమూర్తులు, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, బాడ్మింటన్ స్టార్ పీ.వీ.సింధు, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.

కర్తవ్యపథ్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఈజిప్ట్ నుంచి వచ్చిన 120 మంది సైనికుల ప్రత్యేక బృందం కూడా ఈ కవాతులో పాల్గొంది. ఈ కవాతులో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన యుద్ధ ట్యాంకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం పదిన్నరకు విజయ్‌చౌక్ వద్ద కవాతు మొదలై ఎర్రకోట వరకు సాగుతోంది. దీనిలో దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్యపథ్లో గణతంత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన అందరిని ఆకర్షించింది. 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన శకటాలతో పాటు వివిధ మంత్రిత్వ శాఖలకు చెందిన 6 శకటాలను పరేడ్లో ప్రదర్శించారు. ఆయా రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఉన్న ఈ శకటాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రభల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. సంక్రాంతి పండగను ప్రతిబింబించేలా ఈ శకటాన్ని ఆకర్షణీయంగా రూపొందించారు. అలాగే గుజరాత్, అసోం, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల శకటాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కర్తవ్యథ్ పరేడ్లో భారత నౌకాదళం, వైమానిక దళం శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 861బ్రహ్మోస్ రెజిమెంట్ డిటాచ్మెంట్ ఈ కవాతులో పాల్గొంది. ఒంటెలతో కూడిన బీఎస్ఎఫ్ బృందం ఆకట్టుకుంది. పరేడ్లో కేవలం మేడ్-ఇన్-ఇండియా ఆయుధ వ్యవస్థలు మాత్రమే ప్రదర్శించబడ్డాయి, ఇందులో మందుగుండు సామగ్రితో సహా భారతదేశ స్వదేశీకరణ శక్తిని ప్రదర్శించారు. 'ఆత్మనిర్భర్' కింద పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన యుద్ధ ట్యాంకులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కవాతు విజయ్‌చౌక్ వద్ద మొదలై ఎర్రకోట వరకు సాగుతుండగా.. దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలు స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి. యావత్ దేశం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభసందర్భంగా

దేశవాసులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల కలలు నిజమవ్వాలంటే ఉమ్మడిగా ముందుకుసాగాలని దేశవాసులకు సందేశమిచ్చారు. ఈ మేరకు ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. ' భారతీయులు అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు. స్వాతంత్ర్య అమృత్ మహోత్సవ్ సమయంలో జరుపుకుంటున్న ఈ గణతంత్ర దినోత్సవం విశిష్టమైనది. దేశం కోసం అసువులుబాసిన స్వాతంత్ర్య సమరయోధుల కలలు నిజం కావాలంటే ఉమ్మడిగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. ఈ మేరకు హిందీలో ఆయన ట్వీట్ చేశారు.

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావాలని, పంపు సెట్లకు నీటి మీటర్లు బిగించరాదని డిమాండ్ చేశారు. అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి నాయకులు, రైతులు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో తాళ్ళరేవు తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజు బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలకి వ్యతిరేకంగా సంవత్సరం పాటు ఢిల్లీ నడిబొడ్డున ఆందోళన చేయగా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతులకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది అన్నారు. మద్దతు ధరలు గ్యారంటీ చట్టాన్ని అమలు చేస్తామని వ్యవసాయం పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు అమలు చేస్తామని, ఎరువులు పురుగుమందులు రేట్లు రైతులకు అందుబాటు ధరలో ఇస్తామని అనేక హామీలు ఇచ్చి దీక్షలను విరమింప చేశారన్నారు. సంవత్సరం కావస్తున్నా నేటికీ ఈ హామీలన్నీ అమలు జరగలేని కారణంగా దేశవ్యాప్తంగా 500 రైతు సంఘాలు ఈనెల 26న ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించాలని అఖిల భారత రైతు సంఘాలు పిలుపు ఇచ్చారన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తాళ్లరేవులో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. ఈ ర్యాలీ కాకినాడలో జరిపేందుకు పోలీసు వారు ముందు పరిమిషన్ ఇచ్చి తరువాత నాయకులను హౌస్ అరెస్టులు చేస్తున్నారని, సమస్యలు అడగడానికి శాంతియుతంగా రైతులు వెళుతుంటే పోలీసులు అరెస్టులు చేయడం దారుణం అన్నారు. ప్రతి మనిషికి ఈ దేశంలో తమ నిరసన తెలిపే హక్కు హక్కు ఉందన్నారు. ఇలా ప్రతి గొంతు నొక్కేయడం ఈ రాష్ట్ర ప్రభుత్వం మంచి పద్ధతి కాదని పూర్తి స్వాతంత్రం వచ్చిన రోజే మనిషి స్వతంత్రాన్ని అణచి వేస్తున్నారని ఆయన అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించలేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేసే పద్ధతులు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, కెవిపిఎస్ నాయకులు రాజేష్, విప్పర్తి శ్రీను, పి.కృష్ణ, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు పాలెపు ఈశ్వరరావు, గుత్తుల సూర్య నారాయణ, పిల్లి నాని, దడాల అబ్బులు, కురుపూడి సూర్యనారాయణ, దడాల వెంకటరమణ, పలివెల ఏడుకొండలు, నామ శ్రీనివాసు, ఉంగరాల వెంకటేశ్వరరావు కౌలు రైతులు పాల్గొన్నారు. కర్నూలు జిల్లాలోనూ రైతులు ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతాంగ పోరాటం విరమించే సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త రైతు సంఘాల పిలుపులో భాగంగా కర్నూలు బళ్లారి చౌరస్తా నుండి కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్, బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. రామకష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అఖిలపక్ష రైతు సంఘం రాష్ట్రనాయకులు పి. రామచంద్రయ్య, రైతు కూలీ సంఘం నాయకులు నరసింహులు రైతు కూలీ సంఘం నాయకులు విశ్వనాథ్ రెడ్డి, రైతు సంఘం జిల్లాకార్యదర్శి కె. జగన్నాథం, రైతు స్వరాజ్య వేదిక జిల్లా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాల ఉపసంహరణ సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. కార్పొరేట్ సంస్థలకు మాత్రం విపరీతమైన సబ్సిడీలు రాయితీలు ఇవ్వడం, రైతులకు రుణమాఫీ చేయమంటే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని చెప్పడం ఏమాత్రం సమంజసమని వారు విమర్శించారు. సంవత్సరం కాలమైనా ఇప్పటివరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటే ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధర లేదు ,పెట్టుబడి ఖర్చులు పెరిగిపోతున్నాయి వ్యవసాయాన్నికాపా డడం కోసం మద్దతు ధర చట్టం చేస్తానని పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తామని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారని ఇప్పటికే అప్పులు పెరిగి తడిసిమోపెడవుతున్నటువంటి రైతాంగానికి ఆదుకోవాల్సింది పోయి విద్యుత్తు సంస్కరణ చట్టాన్ని తెచ్చి మరింత భారం మోపడానికి చట్టం తీసుకురావడం అంటే రైతులకు ఉరితాడు వేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ఇంటికిసాగనంపాల్సిందే తప్ప మరొక మార్గం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా కార్యదర్శి మునెప్ప మాట్లాడుతూ కార్మిక, కర్షక ఐక్యత తో నరేంద్ర మోడీ యొక్క విధానాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఎస్ యుసిఐ నాయకులు నాగన్న, ఖాదర్, సిపిఐ నాయ కులు రామకృష్ణారెడ్డి శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘ వేంద్ర ,చేతి వత్తుదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురుశేఖర్, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ .కష్ణ, గొందిపర్ల మాజీ సర్పంచ్ జి. ఆంజనేయులు, ఏపీ రైతు సంఘం కర్నూలు, ఓర్వకల్లు, కల్లూరు మం డలం నాయకులు మృత్యుంజయ, మధు హరిబాబు, వ్యవసాయల్ న సంఘం నాయకులు నాగన్న, సిఐటియు నాయకులు మధు, రైతు కూలీ సంఘం నాయకులు వెంకటస్వామి, కాజా, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయ కులు శ్రీనివాసులు శ్రీరాములు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

చేశారని.. ఆంక్షలు పెట్టారని గగ్గోలు పెట్టలేదని గుర్తుచేశారు. కందుకూరు ఘటనతో రోడ్లపై సభలు నిషేధం నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. లోకేష్, పవన్, చంద్రబాబులలో సీఎం అభ్యర్థి ఎవరో ప్రజలకు చెప్పాలన్నారు. వైసీపీ అంటే జగన్.. జగన్ అంటే వైసీపీ అని తాము స్పష్టంగా ఉన్నామని... తమరెందుకు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. విడివిడిగా వచ్చినా.. కలిసి వచ్చినా తమకు ఓకే అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి తాను ఇన్ని సీట్లలో పోటీచేస్తానని.. పవన్ ఎందుకు చెప్పడం లేదని.. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ప్రశ్నించారు. పొత్తుల గురించి మూడు ఆప్షన్లు చెప్పాడు.. మరి నాలుగో ఆప్షన్ మరిచిపోయాడా? అని ప్రశ్నించారు. 2014 మాదిరిగా చంద్రబాబుకు సపోర్టు చేస్తామని ఎందుకు చెప్పలేకపోయాని నిలదీశారు. పవన్ సెట్‌మెంట్లు చూస్తే ఆశ్చర్యంగా ఉందన్నారు. పవన్ రిమోట్ చంద్రబాబు దగ్గర ఉందని.. ఆయన ఆడించినట్టుగా పవన్ ఆడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబును అధికారంలోకి తీసుకురావడమే పవన్ లక్ష్యం అని అభిప్రాయపడ్డారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్దిదారుల్లో.. ఎక్కువ శాతం ఎస్సీ సామాజికవర్గానికి చెందినవారే ఉన్నారు. చంద్రబాబు అన్న క్యాంటీన్లు, చంద్రన్న కానుకలు వంటి కార్యక్రమాలకు సైతం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులనే మళ్లించారని సజ్జల వివరించారు. 'పాతాళంలో ఉన్న నేనే గొప్ప వాడిని అని చంద్రబాబు చెప్పుకుంటే మాకు అభ్యంతరం లేదు. కానీ, 2014 ఎన్నికల్లో చెప్పినదాని ప్రకారం.. రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల రుణాలు మాఫీ చేశానని చెప్పి, జనంతో చప్పట్లు కొట్టించుకునే ధైర్యం చంద్రబాబుకు ఉందా? చంద్రబాబు హయాంలో ఫలానా మంచి చేశామని చెప్పుకోవడానికి ఒక్క పథకం అయినా ఉందా? 2017లో జరిగిన ప్లీనరీ సమావేశంలో అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లు పెంచుతామని జగన్ ప్రకటించారు. కనీసం అప్పుడైనా చంద్రబాబు అలర్ట్ అయ్యారా?' అని సజ్జల ప్రశ్నించారు. 'జనం అంటే చంద్రబాబుకు చులకన. ఎన్నికల సమయానికి భ్రమలో పెట్టి.. ఎన్నికలు అయిపోయిన తరువాత చాపచుట్టేయొచ్చు అనే ధోరణిలోనే చంద్రబాబు ఉన్నారు. ప్రజలను తన మాయమాటలతో నమ్మించగలను అనే భ్రమలోనే చంద్రబాబు ఉన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులు, ఎవరు ఎంటో ప్రజలకు బాగా తెలుసు. చంద్రబాబు చెబితే ప్రజలు నమ్మడం లేదని.. కొత్తగా పవన్‌ను పిలిచారు. కానీ.. జగన్ పాలన పట్ల ప్రజల్లో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి సంక్షేమ పథకాలను చూసి ప్రశంసిస్తున్నారు' అని సజ్జల వ్యాఖ్యానించారు. 2017లో జగన్ పాదయాత్ర మొదలుపెట్టే రెండ్రోజుల ముందు వరకు పర్మిషన్ ఇవ్వలేదు. ఆరోజూ కండీషన్స్ ఉన్నాయి. నిబంధనలకు లోబడే జగన్ పాదయాత్ర పూర్తిచేశారు. గుంటూరులో చీరలు విసిరేసి అమాయకులను పొట్టనపెట్టుకున్న ఘటనను ప్రజలంతా చూసిన తరువాత కూడా.. తమ తప్పులేదని చంద్రబాబు చెప్పుకుంటున్నాడు. ఇంతకంటే వితండవాదం, బరితెగింపు ఉండదు' అని సజ్జల ఆరోపించారు. 'ప్రజాదరణ కలిగిన నేత జగన్‌ను ఓడించండి అని.. ఆ ప్రజలకే చెబితే వీరిని చీదరించుకుంటారు. లోకేష్ మా నాన్నను ముఖ్యమంత్రి చేయండి అని తిరుగుతున్నాడా? చంద్రబాబు సీఎం అయితే లోకేష్ తెరవెనుక కూర్చొని నడుపుతాడా? లేదా రెండున్నరేళ్ల పవన్ సీఎంగా ఉంటారా? చంద్రబాబు సపోర్టుతో పవన్ సీఎం అవుతారా? ముందు స్పష్టత ఇవ్వండి. మీరు విడివిడిగా వచ్చినా సమ్మతమే, కలిసి వచ్చినా ఓకే.. అభ్యర్థి ఎవరో మీరు నిర్ణయించుకోండి. ముఖ్యమంత్రి అభ్యర్థి లోకేషా, చంద్రబాబు నాయుడా.. పవన్ కల్యాణా.. ముందు ఆ అంశాన్ని తేల్చుకోండి' అని సజ్జల సూచించారు.

బడ్జెట్ హల్వాను పంచిన నిర్మలా సీతారామన్

(మొదటిపేజీ తరువాయి)

తయారీ చివరి దశలో హల్వా వేడుక నిర్వహించడం స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి సంప్రదాయంగా వస్తోంది. ఫైనాన్స్ మినిస్ట్రీ కార్యాలయ ఆవరణలో జరిగిన హల్వా వేడుకలో ఆర్థిక మంత్రితో పాటు ఆ శాఖ సహాయ మంత్రి భగవత్ కిషన్ రావ్, ఫైనాన్స్ మినిస్ట్రీకి చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

జనసేన, బీజేపీ కలిసే ఉన్నాయి

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలే కారణమని సోము వీర్రాజు పేర్కొన్నారు. తిరుమలలో గదులకు రేట్లు పెంచడాన్ని నిరశిస్తూ టీటీడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఏపీలో బీజేపీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే... మిగిలిన పార్టీలు రాజకీయం చేస్తున్నాయన్నారు. తమ పార్టీ చేసే సంక్షేమం ముందు జగన్ చేసే సంక్షేమం బలాదూర్ అన్నారు. సంక్షేమంపై దమ్ముంటే జగన్, చంద్రబాబు చర్చకు రావాలన్నారు. రేషన్ బియ్యం పంపిణీ కోసం కేజీకి 38 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. రేషన్ బియ్యం పంపిణీ వాహనాలపై నరేంద్ర మోదీ ఫోటో వెయ్యాలని సోము వీర్రాజు పేర్కొన్నారు. తాజాగా నేతల వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు అప్పుడే సర్వత్రా ఆసక్తి రేపుతున్నాయి. ఇంకా ఎన్నికలకు ఏడాదికిపైగా సమయం ఉన్నప్పటికీ ఆయా పార్టీల మధ్య పొత్తుల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఎట్టి పరిస్థితుల్లో చీలనివ్వబోనని చెబుతున్న పవన్ కల్యాణ్ పై అందరి కళ్లు నిలిచాయి. ప్రస్తుతం ఏపీలో జనసేనబీజేపీల మధ్య పొత్తు ఉంది. ఈ క్రమంలో జనసేన బీజేపీ కలిసే ఉన్నాయని.. 2024లో ప్రభుత్వాన్ని కలిసి తాము ఏర్పాటు చేస్తామని తెలిపారు. మరి టీడీపీ జనసేన సీట్ల పంపకాలపై వస్తున్న ప్రచారంపై స్పందించాలని కోరగా ఆ విషయాన్ని పవన్ నే అడగాలని సోము వీర్రాజు సూచించారు. ఈ మేరకు ఒంగోలు సభలో సోము వీర్రాజు మాట్లాడారు. పరిశ్రమల ఏర్పాటుకి రాష్ట్రంలో ఒక్క పాలసీ కూడా లేదని సోము వీర్రాజు మండిపడ్డారు. రాష్ట్ర పాలసీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత సరైన దిశ దశ లేక పోవడానికి కుటుంబ రాజకీయాలే కారణమని సోము వీర్రాజు సంచలన ఆరోపణలు చేశారు.

రాష్ట్రాన్ని, ప్రజల్ని విడగొట్టింది చాలు..

ఇక ఆపేయండి

(మొదటిపేజీ తరువాయి)

మేం చూస్తూ కూర్చొంటామా? మేం దేశ భక్తులం.. ఆంధ్రప్రదేశ్‌ను ఇంకోసారి విడగొడతామంటే తోలుతీసి కింద కూర్చోబెడతాం. తమాషాగా ఉందా..ఎంతమంది సీఎంలు రాయలసీమ నుంచి వచ్చారు? ఆ ప్రాంతానికేం చేశారు?అక్కడ నుంచి వలసలు ఎందుకు ఆపలేకపోయారు? ఉత్తరాంధ్ర రాష్ట్రం కావాలా? వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కోసం తెలంగాణకు చెందిన జగిత్యాలలో సాయిరెడ్డి చనిపోయారు.. గుంటూరులో హబీబుల్లా మస్తాన్ మరణించారు. ఆ సంగతి మీకు తెలుసా? మీ స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా స్టేట్‌మెంట్లు ఇవ్వొద్దు. చాలు.. రాష్ట్రాన్ని ప్రజల్ని విడగొట్టింది చాలు.. ఇక ఆపేయండి' అని పవన్ వ్యాఖ్యానించారు. వేర్పాటువాద ధోరణితో ఎవరైనా మాట్లాడితే తనలాంటి తీవ్రవాదిని ఇంకోసారి చూడరని పవన్ హెచ్చరించారు. ప్రజల కోసమే జనసేన కార్యాలయమన్న పవన్.. జనానికి ఏ సమస్య వచ్చినా పార్టీ ఆఫీస్‌కు రావచ్చని అన్నారు. పార్టీలతో పొత్తులపై పరోక్షంగా స్పందించిన పవన్... ప్రజల అవసరాలకు అనుగుణంగా తాను మారుతానని, తన విధానాలను మార్చుకుంటానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తాజా రాజకీయాలపై రిపబ్లిక్ డే ప్రసంగంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు . ముఖ్యంగా కోడికత్తి రాజకీయాలతో సీఎం కానని.. జనం కోరుకుంటేనే అవుతానని జనసేనాని వెల్లడించారు. విడగొట్టే వాళ్ల మాటలు నమ్మకండి దేశ సమగ్రతకు భంగంకలిగించి.. మతాల మధ్య చిచ్చుపెడితే ఊరుకోమంటూ వార్నింగ్ ఇచ్చారు. తన వారాహి వాహనంపై జరుగుతున్న రచ్చతో పాటు వైసీపీ ప్రభుత్వ పాలనపై పవన్ విమర్శలతో విరుచుకుపడ్డారు. రోడ్డు మీదకు వస్తానంటే మిమ్మల్ని ఆపేస్తాం, తోసేస్తాం, కింద పడేస్తాం.. జీవో నంబర్ 1 వ్యవహారాన్ని కూడా ప్రస్తావిస్తూ పవన్ సెటైర్లు సంధించారు. అలాగే మీ వారాహి మా ఏపీ రోడ్లపై ఎలా తిరుగుతుందో మేమూ చూస్తామని కూడా అంటున్నారని పవన్ ప్రస్తావించారు. తానెలా ఆలోచిస్తానంటే వింటానని, మాట్లాడనని, ఈ రంగు కాదు, ఆ రంగు కాదని ఒక్కొక్కరూ పేట్రేగిపోయారంటూ వైసీపీ మంత్రులు, నేతల్ని ఉద్దేశించి విమర్శించారు. అయితే, తాను మర్డర్లు, కోడి కత్తులతో పొడిపించుకోవడం వంటి పనులు చేయనని జనసేనాని ఎద్దేవ చేశారు. తాను చట్టాల్ని పాటించేవాడిని, వాటిని అతిక్రమించి వారాహిని ఎందుకు బయటికి తెస్తామని విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పారు. తప్పుడు పనులు చేసి వేల కోట్లు దొబ్బేసి, వేల ఎకరాలు దోచేసుకుని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్ని కూడా దుర్వినియోగం చేసిన మీకే ఇంత ధైర్యం ఉంటే.. ఏ తప్పూ చేయని మాకెంత ఉండాలంటూ ప్రశల వర్షం కురిపించారు. మీరు మాతో గొడవ పెట్టుకోండి.. అప్పుడు మేం ఏంటో చెప్తామంటూ సవాల్ విసిరారు.వారాహికి కాస్త మదమెక్కనీయండి.. అప్పుడు దండయాత్ర చేద్దామంటూ జనసేనాని కార్యకర్తలను సముదాయించే ప్రయత్నం చేశారు. బాబాయిని చంపి సీబీఐకి కేసు అప్పగించుకోవడం.. కోడి కత్తితో పొడిపించుకుని తెలంగాణ వైద్యులు దగ్గరకు వెళ్లడం.. ఏపీ పోలీసులుపై నమ్మకం, గౌరవం లేదన్న వ్యక్తి.. ఇప్పుడు సీఎంగా పోలీసులు అందరూ శాల్యూట్ చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఒక పోలీసునే జైలులో పెట్టి కొట్టిన వ్యక్తి అతను.. వైసీపీ ప్రజాప్రతినిధులు ఎవరికీ సమాధానం చెప్పనక్కరలేదని అనుకుంటున్నారని విమర్శించారు. వాళ్ల మెడలు వంచి సమాధానం చెప్పిస్తాం.. పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప అంటూ మాటల తూటాలకు పదను పెట్టారు. జనసేన పక్షాన నిలబడిన వ్యక్తి ని రోడ్డు ప్రమాదంలో చంపేశారని.. రేపు ఎలాంటి ప్రభుత్వం వచ్చినా దివ్యాంగులకు పెన్షన్, అభివృద్ధికి తోడ్పాటు అందించే పథకాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఐదు వేల జీతం ఇచ్చే ఉద్యోగాలు ఇచ్చి గొప్పలు చెబుతారా అంటూ ప్రశ్నించారు. వాళ్ల నాన్న సీఎం.. అందుకే కోట్లు దోచుకున్నాడు.. తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకుని సీఎం కోసం సంతకాలు చేయించాడు అంటూ సీఎం జగన్‌పై సూటిగా మాటల దాడి చేశారు జనసేనాని. ఇటువంటి వ్యక్తి ని నమ్మి ఓటు వేస్తే వారినీ మోసం చేశాడు.. నాతో సహా ఎవరికీ వ్యక్తిగత ఆరాధన గుడ్డిగా చేయకండని హితవు పలికారు. తెలంగాణ తరహా తిరుగుబాటు ఉద్యమం ఉంటే.. ఏపీ ప్రజలు ఎప్పుడో బాగు పడేవారన్నారు. ఏపీ ప్రజలకు కులాల మీద ఉన్న పిచ్చ.. అభివృద్ధి మీద లేదంటూ విమర్శించారు. జనసేన మాత్రం ప్రజల పక్షానే నిలుస్తుందన్నారు. కులాలను విడదీయటానికి మీ నాయకుడిలా నేను చేయనంటూ వైసీపీ నేతలకు సూచించారు. ప్రధానిని కలిస్తే ఈసారి సజ్జల,వైసీపీ నాయకుల మీద ఫిర్యాదు చేస్తానన్నారు. మీకు వెంకటేశ్వర స్వామి బొమ్మలు ఇస్తారు.. ఏపీలో ఆలయాలు కూలదోస్తారని చెబుతాని అన్నారు. భవిష్యత్తు బాగుంటుంది.. మీరు జనసేనకు అవకాశం ఇవ్వండి.. నేను మాట ఇస్తున్నానంటూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను కోరారు. అవకాశవాద రాజకీయం చేసే ముసలి నాయకులను నమ్మవద్దు. దేశ సమగ్రతకు భంగం కలిస్తే.. నేను బలంగా స్పందిస్తా.. నా కుటుంబం కన్నా నాకు ప్రజల క్షేమమే ముఖ్యం. సర్వేజన సుఖినోభవంతు? అందరం కలిసి రాష్ట్రం కోసం పని చేద్దామంటూ జనసేనాని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

8గంటలకే విద్యార్థినీ విద్యార్థులు ముస్తాబై ఎం.ఎ.శాలకు హాజరయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యమానికి పాఠశాల కమిటీ చైర్మన్ రాంబాబు,వైసీపీ నాయకులు గోపాల్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.విద్యార్థినీ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు.అనంతరం జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ ఎగురవేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ మాట్లాడుతూ...బ్రిటీష్ పాలకుల అనంతరం భారత దేశంలో పరిపాలన అనిచ్చితి నెలకొందని,అలాంటి తరుణంలో ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసి,ప్రపంచ జ్ఞాని అయిన డా.బి.అర్.అంబెద్కర్ ను చైర్మన్ గా నియమించారని అయన అన్నారు.భారత దేశ సామాజిక,ఆర్థిక,రాజకీయ,భౌగోళిక పరిస్థితులను పరిగణలోకి తీసుకొని 2 సంవత్సరాల,11నెలల 18 రోజులు శ్రమించి,అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి,ఆనాటి రాజ్యాంగ పరిషత్ చైర్మన్ బాబు రాజేంద్ర ప్రసాద్ కు అందచేశారనీ అయన తెలిపారు.ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ బి.ఎస్.రాయుడు మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికి ప్రాథమిక హక్కులు లభించిన రోజని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం డాక్టర్ బి.అర్.అంబెద్కర్ గారి ఆత్మ అని పేర్కొన్నారు.3500 సంవత్సరాల అనంతరం మెట్రిక్యులేషన్ పాసైన ఏకైక వ్యక్తి డా.బి.అర్.అంబెద్కర్ గారని కొనియాడారు.దేశ ప్రజలందరికి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,సెక్యులరిజం స్థాపన కోసం తపించిన గొప్ప తాత్వికుడు డా.బి.అర్.అంబెద్కర్ గారని కొనియాడారు.కార్మికుల పనిగంటల్ని 18 నుండి 8 గంటలకు తగ్గించారని అన్నారు.ఉద్యోగుల కోసం 5ఏళ్లకోసారి %రాజ%,6 నెలకోసారి %ణారా%,ఏడాదికోసారి ఇంక్రిమెంట్ కల్పించిన గొప్ప వ్యక్తి డా.బి.అర్.అంబెద్కర్ గారని తెలిపారు.అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ లో అయన విగ్రహాన్ని నెలకొల్పి,జ్ఞానానికి ప్రతీక అని లికించడం గొప్ప విషయమని తెలిపారు.యునైటెడ్ నేషన్స్ ఆఫ్ ఇండియా డా.బి.అర్.అంబెద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14 ను ప్రపంచ జ్ఞాన దినోత్సవము గా పేర్కొన్నట్లు అయన తెలిపారు.ఓటు హక్కు కల్పించి,సమర్థవంతమైన పాలకున్ని ఎన్నుకొనే అవకాశం కల్పించారని కొనియాడారు.స్వతంత్ర భారత దేశంలో నెహ్రూ క్యాబినెట్ లో న్యాయ శాఖ మంత్రిగా వున్నప్పుడు మహిళల కోసం హిందూ కోడ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన మహోన్నత వ్యక్తి డా.బి.అర్.అంబెద్కర్ గారని కొనియాడారు. ఆఫ్ట్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రకాష్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని 2సంవత్సరాల, 11నెలల,18 రోజులు శ్రమించి అతి పెద్ద దృఢ రాజ్యాంగాన్ని రచించారని అయన కొనియాడారు.దీంతో ప్రాథమిక హక్కులు లభించాయని తెలిపారు. సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు న్యామతుల్ల,గణిత ఉపాధ్యాయుడు శ్రీనాథ్ లు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి డా.బి.అర్. అంబెద్కర్ చూపిన దారి మహోన్నత మైనదని కొనియాడారు. పాఠశాలలో కుల,మతాలకు అతీతంగా వుంటూ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు.వివిధ అంశాలలో విజేతలైన వారికి భహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, పద్మావతి,మస్తాన్ వలీ,వెంకటరమణ గుప్త,రుక్సాన,పుల్లన్న,శ్రీనాథ్,సుజాత,శ్రీనాథ్, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ విజన్ ప్రతిబింబించేలా ప్రసంగించిన గవర్నర్‌కు థ్యాంక్స్

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.

హైదరాబాద్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ తమిళిసై ప్రసంగంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు గవర్నర్ ప్రసంగంలోని కొంత భాగాన్ని ఆమె ట్విటర్‌లో షేర్ చేశారు. సీఎం కేసీఆర్ విజన్‌ను ప్రతిబింబించేలా ప్రసంగించి నందుకు గవర్నర్‌కు ధన్యవా దాలు అంటూ ట్వీట్ చేశారు. "సీఎం కేసీఆర్ ప్రశ్నించిన వాటినే మళ్లీ అడిగినందుకు గవర్నర్‌కు థ్యాంక్స్. దేశంలోని మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలోనే డిమాండ్ చేశాం. కరోనా క్లిష్ట సమయంలో సెంట్రల్‌విస్టా కంటే మౌలిక సదుపాయాలు ముఖ్యమని చెప్పాం. కొందరి సంపద పెంపుపై మాత్రమే దృష్టి పెట్టొద్దని.. రైతులు, కూలీలు, నిరుద్యోగులను పట్టించుకోవాలని పోరాడాం" అని కవిత ట్వీట్ చేశారు. దేశంలో భిన్నత్వాన్ని రాజ్యాంగం ప్రతిబింబిస్తోందని మరో ట్వీట్‌లో కవిత పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ప్రతీ అంశాన్ని బలపరచడం భారతీయులందరి బాధ్యత అన్నారు.

అంబేద్కర్ ఆలోచన విధానమే దేశానికీ దిక్సూచి

బొంత సుబ్బారావు పాండేషన్ చైర్మన్ బాలగంగాధర్ తిలక్.

అత్తిలి : అంబేద్కర్ ఆలోచన విధానమే దేశానికీ దిక్సూచనీ బోంతా సుబ్బార్లావు ఫౌండేషన్ చైర్మన్ జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహిత బాలగంగాధర్ తిలక్ అన్నారు.

గురువారం అత్తిలి పెద్ద పేట లోని అంగన్వాడీ కేంద్రం లో రిపబ్లిక్ డే సందర్భంగా పిల్లలకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ రాజ్యాంగం ప్రపంచానికి తలామణికమని ప్రజలకోసం అంబెద్కర్ తన జీవితాన్ని త్యాగం చేశారని దేశానికి దశ,దిశ నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అని అన్నారు.ప్రజలకు రాజ్యాంగ ఫలాలు, ఓటు హక్కు కల్పించారని కొనియాడారు బహుజన్ మీడియా ప్రతినిధి బొంతా మేరీ రత్నం మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అని భారత దేశానికీ అతి పెద్ద సమగ్రమైన రాజ్యాగాన్ని అందించిన ఘనత ఆయనకే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ రత్నకుమారి, మంజూష,రమేష్,శ్యాం బాబు, తదితరులు పాల్గొన్నారు

సిపిఐ మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

హెూళగుండ, జనవరి 26 (యదార్థవాది) : మండల కేంద్రమైన హెూళగుండ లోని సిపిఐ కాలనీలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య ఆధ్వర్యంలో సిపి

నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.సిపిఐ మండల కార్యదర్శిగా కలప్ప ఆచారి మండల సహాయ కార్యదర్శులుగా పెద్దహ్యాట మారెప్ప కే.రంగన్న లో జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ మండల కార్యదర్శి సతీష్ కుమార్ రైతు సంఘం నాయకుడు మౌలా సాబ్ సిపిఐ నాయకులు సలాం సబ్ సిద్ధి భాషా గౌడ్ సిద్ధప్ప సమీర్ ఇలా హిట్ సిపిఐ మహిళ సంఘం నాయకులు జాయిధమ్మ బసమ్మ వనిజమ్మ కౌసర్ బాను ఫాతిమా నరసమ్మ తదితరులు పాల్గొన్నారు

ఉత్తమ అవార్డుకు ఐదుగురు ఎంపిక

జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న వైనం

కోసిగి, జనవరి 26 (యదార్థవాది) గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం అందజేసే ఉత్తమ వార్డులకు కోసిగి మండలం నుండి ఐదుగురు ఉద్యోగస్తులు ఎంపిక

కావడం జరిగింది. ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉద్యోగస్తులు గురువారం జిల్లా కేంద్రమైన కర్నూలులో జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను పొందారు. ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ వార్డుకు కోసిగి మండల పరిధిలోని చిన్న బొంపల్లి వీఆర్వో టి రామాంజనేయులు, పబ్లెపాడు వీఆర్ఏ టి శాంత కుమార్, వందగల్లు సచివాలయం సర్వేయర్ శ్రీనివాస యాదవ్, డి బెలగల్ సచివాలయం సర్వేయర్ సాయి ప్రసన్న, కోసిగి సచివాలయం - 5 సర్వేయర్ ఓంకార్ ఎంపిక అయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డుకు కోసిగి మండలం నుండి ఒక్కసారిగా ఐదు మంది ఉద్యోగస్తులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం. ఉత్తమ అవార్డు గ్రహీతలను ఆయా శాఖల ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

బీఎస్పీ నాయకుడికి బ్రహ్మరథం పట్టిన నాయకులు, కార్యకర్తలు

అక్రమ అరెస్టులతో బహుజన వాదం ఆపలేరు

బహుజన రాజ్యం సాధించే వరకు ఉద్యమం ఆగదు

కోదాడ ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను బయటపెడతాం....బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ శ్రీనివాస్

సూర్యాపేట : కోదాడ ఎమ్మెల్యే ను సోషల్ మీడియా లో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబెర్ శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జి పర్మిలలు ఎమ్మెల్యే ను కించపరుస్తూ పోస్టులు పెట్టారని బిఆర్ఎస్ నాయకులు అనంతగిరి పోలీస్ స్టేషన్ లో కంప్లీట్ చేశారని బీఎస్పీ నాయకులను మంగళవారం ఉదయం 6 గం" ల సమయం లో అక్రమంగా అరెస్టు చేసి హుజూర్ నగర్ జైలు కు తరలించారు. గురువారం బైల్ పై విడుదలైన బీఎస్పీ రాష్ట్ర నాయకులు పిలుట్ల శ్రీనివాస్ కు కోదాడ బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.జైలు నుండి నేరుగా అయన అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజలు సమస్య లు తీర్చాలని ఎమ్మెల్యే ను కోరుతున్న సమయం లో ప్రజల పట్ల ఎమ్మెల్యే అసభ్యం గా మాట్లాడుతూ కించపరచడం సరైన పద్ధతి కాదని, ప్రజాప్రతినిధిగా ఇలాంటి వాఖ్యలు చేయడం తగదని సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన మా పై ఎమ్మెల్యే అక్రమ కేసులు బనాయించి బహుజన వాదని అడ్డుకోవాలని ఎమ్మెల్యే చూస్తున్నాడని మండిపడ్డాడు.కోదాడ నియోజకవర్గం అభివృద్ధి అని చెప్పుతున్న ఎమ్మెల్యే అభివృద్ధి ఎక్కడ చేశారో చూపించాలని ఆయన డిమాండ్ చేశాడు. నియోజకవర్గం లో అన్నదమ్ములవలె కలిసి ఉండే ప్రజల మధ్య కులాల, మతాల, పార్టీ ల పేరుతో ఎమ్మెల్యే విద్వేషాలు రెచ్చకోడుతున్నారని ఆయన ఆరోపించారు.నియోజకవర్గం లో ఎమ్మెల్యే ను ప్రశ్నిచే ప్రతి పక్ష పార్టీ లు, ప్రజా సంఘాల పై అక్రమ కేసులు పెట్టడం, బెదిరించడం పరిపాటి గా మారిందని ఆయన ఆవేదన వ్యక్తముచేశారు.ఎన్ని కేసు లు పెట్టిన భయపడేదే లేదని, బహుజన రాజ్యం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం

పార్లమెంట్ అభ్యర్థి దేవకి వాసుదేవా రావు

ఖమ్మం : రాష్ట్ర అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమవుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి దేవకి వాసుదేవా రావు అన్నారు. గురువారం ఖమ్మం లోని కవిరాజ్ నగర్ రోడ్ నెం 5 లో తన క్యాంపు కార్యాలయం లో పూజ కార్యక మాలు నిర్వహించి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ, కేం ద్ర ప్రభుత్వం ద్వా రా తెలంగాణ ప్రజ ల అభివృద్ధికి అం దిస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందేవిధంగా గత 4 సంవత్సరాలు గా కృషి చేస్తున్నామని,రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ నిరంకుశత్వా నిర్ణయాలకు తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు మీద పోరాటం చేస్తూ,రాష్ట్ర పార్టీ ఇస్తున్న రాష్ట్ర పలు బాధ్యతలు నిర్వహిస్తూ నేడు ఖమ్మం లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం కోసం క్యాంపు కార్యాలయం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.మోదీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి నెల చివరి ఆదివారం వచ్చే మాన్ కి బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువయ్యే విధంగా ముదిగొండ మండల అధ్యక్షుడుకి 43 ఇంచుల ఎల్ఈడీ టీవీ ని అందించారు ఈ కార్యక్రమంకి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్ల సత్యనారాయణ , సీనియర్ నాయకులు భూపాల్ పల్లి ఇంచార్జ్ సన్నే ఉదయ్ ప్రతాప్ , ఖమ్మం 7వ డివిజన్ కార్పొరేటర్ సత్యనారాయణ,విద్యాసాగర్,సుబ్రహ్మణ్యం, శ్రీదేవి , జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్ , ప్రధాన కార్యదర్శిలు రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట వేడుకలో మాజీ కేంద్రమంత్రి

దేవనకొండ, జనవరి 26 (యదార్థవాది) : దేవనకొండ మండల పరిధి లోని పి కోటకొండ గ్రామంలో గురువారం జరిగిన మారెమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి కిట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ లు,యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి కోటకొండ నాయకులు గ్రామ ప్రజలు వీరికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, గుడిమిరళ్ళ, బుర్రకుంట, నల్లచెలిమల, కటారు కొండ గ్రామాల్లో జరిగినటువంటి వివాహ వేడుక లకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



త్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తన రేంజ్ పరిధిలోని జిల్లాల ప్రజలకు, పోలీసులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డి.ఐ.జి మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్రం లభించి ఇన వెంటనే రాజ్యాంగం రూపొందలేదన్నారు. ప్రతి యేటా జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి కారణం ఉందన్నారు.భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ అధ్వర్యంలో ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశార

న్నారు. రాజ్యాంగం కోసం రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందన్నారు.1950

కలిగిన గణతంత్ర దేశంగా విరాజిల్లుతోందన్నారు. భారత రాజ్యాంగం రూపకర్తలు, దేశం కోసం త్యాగాలు చేసిన ఇతర నాయకుల సేవలను స్మరించుకోవాలన్నారు. ఆయన గుర్తు చేసుకున్నారు. జాతీయత కోసం పాటుపడిన త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మనం స్వేచ్ఛగా, ధైర్యంగా ప్రశాంతంగా మన దేశ సైనికులు, మన దేశ స్వాతంత్ర్య పోరాటవీరులే కారణమన్నారు. ఏ.ఆర్. అదనపు ఎస్పీ మనుమంత, డి.ఐ.జి కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ఎట్టల బంగ్లా మరుగున పడ్డ ఆటలు



ద్యాన్ని కరిని శానసభ్యులు

